## క్లుప్తంగా

### సమస్యలను పరిష్కరిస్తా



మాక్లూర్: గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించటం తన బాధ్యతగా తీసుకుంటానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పర్యటించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ, తరగతి గదులు తక్కువగా ఉన్నాయని వెంటనే అదనపు గదులకు నిధులు ఇప్పించాలని గ్రామస్తులు, హెచ్‌ఎం కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే అదనపు గదులకు నిధులు ఇప్పించడంతో పాటు చిన్నాపూర్ గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. నాయకులు గంగోనే వినోద్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల సంక్షేమం కోసమే రాజకీయాల్లోకి




ఆర్మూర్: 19ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగం చేసిన తాను పట్టభద్రులు, నిరుద్యోగుల సంక్షేమం కోసమే ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు నిరుద్యోగులకు శిక్షణనిస్తూ వారి సమస్యలను ప్రత్యక్షంగా చూసానన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఎప్పటికప్పుడు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

### వాలీబాల్ టోర్నీ ప్రారంభం



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో శనివారం పీఎస్ఆర్, కేబీఆర్ వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ జెడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల శంకర్ ప్రారంభించారు. టోర్నమెంట్ రెండు రోజుల పాటు కొనసాగుతుందని ఆర్గనైజర్లు పేర్కొన్నారు. విజేతకు ప్రథమ బహుమతి రూ.11,111, రన్నర్‌కు ద్వితీయ బహుమతి రూ.5,555 అందజేయనున్నట్టు తెలిపారు. మార్కెట్ కమిటి చైర్మన్ హన్మంతు, పోతంగల్ విండో చైర్మన్ శాంతీశ్వర్ పటేల్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, నాయకులు కాశాగౌడ్, గంట్ల విఠల్, కేశ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన ఉండాలి



బోధన్: సమాజంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే అధికారులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్యాంరావు, సమ్మయ్య సూచించారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం డివిజన్ స్థాయి పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్ శాఖల అధికారులకు చట్టాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం న్యాయం, చట్టాలపై వారు అవగాహన కల్పించారు. బోధన్ టౌన్ సీఐ వెంకట నారాయణ, ఎస్సైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### దేగాంలో పొలం బాట



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో శనివారం విద్యుత్‌శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. డీఈ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏడీఈ కృష్ణ, ఏఈ శ్రావణ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది వ్యవసాయ క్షేత్రాల్లో వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేశారు. అలాగే లూజ్ లైన్స్‌ను సరిచేశారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, రైతులు పాల్గొన్నారు.

# చెరువులా? డంపింగ్‌యార్డులా?

- వ్యర్థాలతో కంపు కొడుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు




చెత్తాచెదారం పేరుకుపోవడంతో అధ్వానంగా తయారైన పెర్కిట్ ఊరచెరువు.. డంపింగ్‌యార్డును తలపిస్తున్న మల్లారెడ్డి చెరువు

ఆర్మూర్‌టౌన్: ఒకప్పుడు ప్రజలు తమ సమీప చెరువుల్లో స్నానాలు చేస్తు ఆడుకునేవారు. అలాగే అవే నీటిని నిత్యవసరాలకు వాడేవారు. కానీ ప్రస్తుతం అలాంటి ఆనవాళ్లు ఎక్కడ కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఉన్న చెరువులు ఎటు చూసినా చెత్తాచెదారంతో నిండిపోయి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. దుర్గంధమైన వాసన వెదజల్లడంతో ఆ చెరువుల పక్క నుంచి వెళ్లే పరిస్థితి లేదు. గత ప్రభుత్వం చెరువులను సుందరీకరణ చేపట్టడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో చెరువులు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

**ఇదీ పరిస్థితి..**

పట్టణంలోని మల్లారెడ్డి చెరువు, గుండ్లచెరువు, పెర్కిట్ ఊర చెరువులు సుందరీకరణలో భాగంగా మినీ ట్యాంక్‌బండ్లుగా రూపుదిద్దాలన్న సంకల్పంతో గత ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేదు. దీంతో మళ్లీ చెరువుల వెంబడి వ్యర్థాలు నిండిపోవడంతో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే చెరువులకు ఎటువంటి రక్షణ కవచం లేకపోవడంతో ఆ పక్క నుంచి ప్రయాణించాలంటే ప్రజలు భయపడుతున్నారు. రాత్రి సమయంలో జరగరాని ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఆర్మూర్ మల్లారెడ్డి చెరువులో, పెర్కిట్ ఊర చెరువులో వివిధ వార్డులకు చెందిన మురికినీరు చేరి పూర్తిగా కలుషితమవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల పక్కన చెత్తాచెదారం వేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలోని చెరువుల్లో చెత్తాచెదారం, మురుగు నీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**దుర్వాసన వస్తోంది..**

చెరువుల సమీపంలో చెత్తాచెదారం వేయడంతో దుర్గంధమైన వాసన వస్తుంది. దీంతో దోమల వృద్ధి చెందడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి చెరువులో, పరిసరాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి.

– అమర్, ఆర్మూర్

**అధికారులు దృష్టిసారించాలి..**

పట్టణంలోని చెరువుల్లో చెత్త వేయకుండా అధికారులు దృష్టిసారించాలి. ఒకవేళ చెత్తవేస్తే వారికి జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది.

– రాజ్‌కుమార్, ఆర్మూర్

# విద్యార్థులు కష్టపడి చదవాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి నసీమా సుల్తానా

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నతస్థాయికి ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి నసీమా సుల్తానా అన్నారు. ఆర్మూర్ కోర్టు ఆవరణలో శనివారం మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్‌లను ఆమె పంపిణీ చేశారు. జడ్జి మాట్లాడుతూ.. రీల్ లైఫ్‌కు, రియల్ లైఫ్‌కు చాలా తేడా ఉంటుందని రీల్ లైఫ్ మాదిరిగా ఊహించుకొని ఇబ్బందులు పడవద్దన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి ప్రవర్తన, సేవచేసే గుణం అలవర్చుకోవాలన్నారు. న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌లు ఇద్దరికి రూ. 10వేల చొప్పున నగదు అందిస్తామన్నారు. 200 మందికి పులిహోర ప్యాకెట్లను అందజేశారు. నిజాంసాగర్ కెనాల్ పక్కన గల ఎస్‌బీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బారోడ, పోచాంపాడ్ ఎస్‌బీఐ బ్యాంకుల సహాకారంతో 200 పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, కాంపాస్‌బాక్స్‌లు అందజేశారు. బ్యాంక్ మేనేజర్లు హర్ష, రమ్య, బాల్‌రాజ్, న్యాయవాదులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం..

- ఆలయాల్లో కార్తీకమాస పూజలు




బోధన్‌రూరల్: కార్తీకమాసం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయం, మారుతి మందిర్, వేంకటేశ్వర ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచక్రేశ్వర శివాలయంలో ఉదయం శివలింగానికి భక్తులు ప్రత్యేకాభిషేకం, పూజలు నిర్వహించారు. సాయంత్రం నిత్యదీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహరాజ్ ఆధ్వర్యంలో ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. అర్చకులు గణేష్ మహరాజ్, ప్రవీణ్ మహరాజ్, మహేష పఠాక్, శివకుమార్, పట్టణ పెద్దలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పెర్కిట్ గురుకుల పాఠశాల సిబ్బంది



మోర్తాడ్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని జ్యోతి బాపూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మెటిక్, డైట్ చార్జీలను పెంచినందుకు కృతజ్ఞతగా సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రిన్సిపల్ సృజన, అసిస్టెంట్ ప్రిన్సిపల్ గంగాసాగర్, ఉపాధ్యాయిని బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్: జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మెస్ చార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.



### ఆర్మూర్‌ను కమ్మేసిన పొగమంచు

పట్టణాన్ని శనివారం ఉదయం పొగమంచు కమ్మేసింది. దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో వాహనదారులు లైట్లు వేసుకొని వాహనాలను నడిపారు. ఉదయం 8గంటల వరకు పొగమంచు కమ్ముకునే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

– ఆర్మూర్‌టౌన్

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చందూరులో బాధిత కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు



సాలూర మండలంలో..

బోధన్: సాలూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు శనివారం మండల కేంద్రంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను తహసీల్దార్ శశిభూషణ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పంపిణీ చేశారు. బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, సాలూర, హున్సా సొసైటీల చైర్మన్‌లు అల్లె జనార్ధన్, మందర్న రవి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సొక్కం రవి, కెజీ గంగారాం, ముగ్గే శంకర్ పాల్గొన్నారు.

వర్ని: చందూరులో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబానికి చందూర్ సహకార సంఘం అధ్యక్షుడు ప్యారం అశోక్ పంపిణీ చేశారు.

బోధన్‌రూరల్: మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్ తండాలో పలు బాధిత కుటుంబాలకు శనివారం కాంగ్రెస్ నాయకులు గంగాశంకర్ సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు నాగేశ్వర్ రావు, నాయకులు నరేందర్‌రెడ్డి, సాయిలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**పశువులకు టీకాలు**

మాక్లూర్: మండలంలోని మాందాపూర్ గ్రామంలో శనివారం మండల పశువైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పశువైద్య సిబ్బంది కల్యాణి, అహ్మద్‌పాషా, శ్యామల, పుష్ప, సుధీర్, మహేశ్వరీ, సలీమ్, బేగ్ రైతులు పాల్గొన్నారు.

**ఎంఈవోలకు సన్మానం**



బాల్కొండ: ముప్కాల్ ఎంఈవో రవికుమార్, మెండోరా ఎంఈవో శ్రీనివాస్, నూతనంగా ఎంపికైన పీఈటీలను శనివారం ఉమ్మడి బాల్కొండ మండలాలకు చెందిన వ్యాయమ ఉపాధ్యాయులు సన్మానించారు. పీడీ రాజుకుమార్, పీఈటీలు తదితరలుఉ పాల్గొన్నారు.

**రన్నింగ్ పోటీల్లో ప్రతిభ**

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు శశంక్, గురు కిరణ్‌లు ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన ఏడవ నేషనల్ ఫెడరేషన్ కప్‌లో భాగంగా రన్నింగ్ పోటీల్లో పాల్గొని, బంగారుపతకాలు సాధించారని ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు.

**సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారిగా వన్నెల్(బి) వాసి**



బాల్కొండ: బాల్కొండ మండలం వన్నెల్(బి) గ్రామానికి చెందిన దేవిదాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నూతన సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారిగా నియమించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి ఉన్నత పదవి చేపట్టడం గర్వకారణంగా ఉందన్నారు.

**వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ**



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి స్వర్గీయ డీవీ కృష్ణారెడ్డి(డీవీకే) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ వాల్‌పోస్టర్లను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఆర్మూర్‌లో ఈ నెల 9న డీవీకే విగ్రహ ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు సారా సురేష్, అశోక్, బాలయ్య, బాలకిషన్, సత్తెక్క, గంగారాం, భూమన్న, రాధ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





హున్సాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ రవి, డైరెక్టర్లు.. సుద్దులం గ్రామంలో.. కొత్తపల్లిలో..

రుద్రూర్/బోధన్/మాక్లూర్/మోర్తాడ్: అన్నదాతలు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ప్రతినిధులు సూచించారు. కోటగిరి మండలం కొత్తపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలోని కొత్తపల్లి, సుద్దులం, సుద్దులం తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం పాలకవర్గ సభ్యులు, విండో సిబ్బంది ప్రారంభించారు. సాలూర మండలంలోని హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మందర్న రవి, డైరెక్టర్లు ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, ఏవో సంతోష్, డైరెక్టర్లు సంజుపటేల్, మర్కల్ శివకుమార్, మాధవరావు, దేశ్‌పేట్ రాములు, మద్దా సంగారాం, భూమన్న, చింతం మైసయ్య ఉన్నారు. మోర్తాడ్ మండలంలోని సుంకెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రామన్నపేట్ సహకార సంఘం చైర్మన్ జాగీరపు మోహన్‌రెడ్డి ప్రారంభించారు. నాయకులు శంకర్ గౌడ్, చిరంజీవి, నవీన్‌గౌడ్, సీఈవో రణవీర్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండలం ముచ్కూర్ సహకార సంఘం చైర్మన్ బంగ్లా దేవేందర్ రహత్‌నగర్, కొత్తతండా, దేవక్కపేట్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వైస్ చైర్మన్ భూరెడ్డి గంగారెడ్డి, డైరెక్టర్లు, నాయకులు కొరడి రాజు, జేజే నర్సయ్య, అనంత్‌రావు తదితరులు పాల్గొన్నారు. మాక్లూర్ అమ్రాద్ సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఒక్కో కొనుగోలు కేంద్రం నుంచి వెయ్యి బస్తాలను కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు పంపించారు. మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ శేఖర్, అమ్రాద్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి తదితరులు ఉన్నారు.



చిక్లీ గ్రామంలో..



రహత్‌నగర్‌లో..



సుంకెట్‌లో..

### వేధింపులు మానుకోవాలి



రుద్రూర్: కోటగిరి గ్రామపంచాయతీ కార్మికులపై అధికారులు వేధింపులు మానుకోవాలని, రెండు రోజులు విధులకు రాలేకపోతే వేతనంలో కోతలు పెట్టడం సరైంది కాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. కోటగిరిలో శనివారం జీపీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఈనెల 6న జిల్లా కేంద్రంలో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టనున్నామని తెలిపారు. జీపీ ఉద్యోగ, కార్మికులందరూ సకాలంలో పాల్గొని, నిరాహార దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఆనంద్, పోశెట్టి, సాయిలు, బ్రహ్మం, లక్ష్మి, గంగవ్వ, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు

### కొరియర్ సంస్థ ఎదుట ఆందోళన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల ఓ కొరియర్ సంస్థ ద్వారా ఇతర ప్రదేశాలకు పంపించిన వస్తువులు, డాక్యుమెంట్లు డెలివరీ కావడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరక శనివారం కొరియర్ సంస్థ ఎదుట ఆందోళనకు దిగారు. వివిధ దేశాలకు, రాష్ట్రాలకు పంపించిన వస్తువులు రెండు నెలలు అవుతున్న డెలివరీ కావడం లేదన్నారు. నిర్వాహకులను ప్రశ్నించగా సరైన సమాదానం రావడం లేదని తెలిపారు. తమ వస్తువులు, డబ్బులు తిరగి ఇవ్వాలని నిర్వాహకులను బాధితులు కోరారు.

**చేతిలో పేలిన టపాసులు!**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో దీపావళి సందర్భంగా కొనుగోలు చేసిన టపాకాయలు నాసిరకంగా ఉండటంతో పలు చోట్ల ప్రమాదాలు జరిగాయి. హుస్నాబాద్ కాలనీకి చెందిన ఓ యువకుడు పూలకుండీ వెలిగించే సమయంలో ఒక్కసారి పేలడంతో చేతికి గాయలయ్యాయి. అధికారులు స్పందించి నాసిరకం టపాకాయలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

**రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక**

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పోలపల్లి మనోజ్ఞ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ బాజం రాజేశ్వర్ తెలిపారు. కామారెడ్డి జిల్లా పోసానిపేట్‌లో ఈ నెల 3,4,5వ తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో మనోజ్ఞ పాల్గొననున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా శనివారం విద్యార్థిని హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

**గల్ఫ్ బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా**

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని జోర్‌పూర్ గ్రామానికి చెందిన మచ్చర్ల భోజన్న ఆరేళ్ల క్రితం దుబాయ్‌లో మరణించగా మృతుని కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరయింది. దీంతో బాధిత కుటుంబానికి శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ మంజూరు పత్రాన్ని అందజేశారు. నాయకులు తుక్కన్న, దమ్మాయి శ్రీను, ఖదీర్, ప్రభుదాస్, కంఠం చిన్నయ్య, మన్నె సాగర్, ఎడ్డిగారి నిఖిల్, మేర శ్రీను, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసు సేవలపై అవగాహన**

మోర్తాడ్: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను శనివారం కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు సందర్శించారు. పోలీసు శాఖ ద్వారా ప్రజలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయో ఏఎస్సై గోపాల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు, ప్రిన్సిపాల్ మోసిన్ జాబ్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 – | సింగం అగైన్ (హిందీ) -1.00 7.35<br>భూల్ భూలయ్యా-3 (హిందీ) - 4.10 10.45 |
| స్క్రీన్-2 – | లక్కీ భాస్కర్( తెలుగు) -9.45 1.00 4.15 7.30 10.45 |
| స్క్రీన్-3 – | అమరన్ (తెలుగు) -12.00 2.30 7.00 10.30 |
| స్క్రీన్-4 – | క (తెలుగు) - 11.50 3.05 9.45<br>శ్రీమురళి బఘీర (తెలుగు) - 6.20 |

**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30 |
| స్క్రీన్-2 | సింగం అగైన్(హిందీ)-10.35,7.30<br>క - (తెలుగు) - 01.40<br>అమరన్ - (తెలుగు) - 4.30<br>భూల్ భూలయ్యా-3(హిందీ)-10.50 |
| స్క్రీన్-3 | అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30<br>భూల్ భూలయ్యా-3(హిందీ)-4.40<br>క - (తెలుగు) - 7.30<br>అమరన్(తెలుగు)-10.30 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | భూల్ భూలయ్యా (హిందీ)-9.35 4.10<br>సంగెం అగేన్(హిందీ)-1.00, 7.35,10.45 |
| స్క్రీన్-2 | సింగం అగైన్ (హిందీ)-9.25<br>క(తెలుగు)-12.35,7.15<br>శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50<br>భూల్ భూలయ్యా(హిందీ)-10.30 |
| స్క్రీన్-3 | బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25 |
| స్క్రీన్ -4 | అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55<br>వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50 |
| లలితామహల్ | దేవర పార్ట్-1 (తెలుగు) |
| దేవి | లక్కీ భాస్కర్ (తెలుగు) |
| నటరాజ్ | అమరన్ (తెలుగు) |
| విజయ్ | క (తెలుగు) |

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 81,900 | వెండి(కిలో) | 1,03,000 |
| 22 క్యారెట్స్ | 75,572 | | |

– నిజామాబాద్ బిజినెస్

**మాంసం ధరలు**

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 200 |
| | | లైవ్ | 140 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 800 |